
## చుక్కా రామయ్యను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



2వ పేజీలో..

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 13, ఏప్రిల్ 2024
పేజీలు: 04



# అసలు కాంగ్రెస్‌కు ఎసరే..

## కోతుల గుంపు సూచనలతో చేరికలకు ఎమ్మెల్యే అడుగులు

- అసలు కాంగ్రెస్ నాయకుల అభిప్రాయాలకు తూట్లు
- అంతా నాకు తెలుసంటున్న ఎమ్మెల్యే మెఘా రెడ్డి..
- చిన్నారెడ్డి చేర్చుకుంటే వ్యభిచారం.. మేఘారెడ్డి చేర్చుకుంటే సంస్కారమా?
- ఎమ్మెల్యే గెలుపు కోసం మొదటి నుంచి పనిచేసిన కార్యకర్తల ఆందోళన

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)
-జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి:

**అనూహ్య రాజకీయ పరిణామాలతో** వనపర్తి ఎమ్మె ల్యేగా ఘనవిజయం సాధించిన తూడి మేఘారెడ్డి నిర్ణయాలు అసలు కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడటం లేదు. గత ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత నవంబర్ 30 లోపు కాంగ్రెస్ లో ఉన్నవారికే అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి బహిరం గంగా ప్రకటించారు. దీంతోపాటుగా కొత్తగా చేరికలు ఉండ వని ఇతర పార్టీల నాయకులను చేర్చుకోమని కుండ బద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నాయకుల ఆనం దానికి అవధులు లేకుండా పోయాయి. పదేళ్లుగా ఆయా వార్డుల్లో కష్టపడుతున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈసారి తమకు అవకాశం దక్కుతుందని కార్యాచరణలో ముందుకు సాగుతున్న క్రమంలో అనూహ్యంగా బిఆర్ఎస్ నుంచి 8మంది కౌన్సిలర్లను స్వయంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి పార్టీలో చేర్చుకోవడం ఆయా వార్డుల్లో ప్రజాప్రతినిధులు కావాలని ఆశిస్తున్న వారికి ఆశాభాంగం కలిగింది.
కనీసం ఆయా

మిగతా 2లో..





# అచ్చంపేట నడిబొడ్డులో ప్లాట్ల వివాదం..

- రెవిన్యూ అధికారుల తప్పిదమే కారణం: లబ్ధిదారులు
- ఒక్క సర్వేనెంబర్ ముగ్గురు పేరిట.. ఇది ఎలా సాధ్యం?
- కాయ కష్టం చేసి ప్లాట్లు నిలబెట్టుకున్నం.. అయినా మోసం చేసిండ్రు..
- అధికార బలంతో మోసానికి యత్నం?
- అచ్చంపేటలో 26, 27 సర్వేనెంబర్‌లో భూ సమస్య..
- న్యాయం చేయండి సారు.. లేదంటే న్యాయం చేసే వరకు పోరాటానికి వెనకడుగు వేయం
- ముక్తకంఠంతో 59మంది బాధితుల ఆవేదన..

2లో..



# పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

## ఏఐసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

2లో..



# అసలు కాంగ్రెస్‌కు ఎసరే?

(మొదటిపేజీ తరువాయి..)

వార్డుల్లోని నాయకులను కార్యకర్తలకు ఇసుమంత సమాచారం ఇవ్వకుండా పార్టీలో చేర్చుకోవడంపై అందరి నాయకుల్లాగే మేఘారెడ్డి వ్యవహరిస్తున్నారనే భావన వ్యక్తం అయింది. ఇదే తరుణంలో కొందరు ఉండబట్టలేక తమకు కనీస సమాచారం ఇవ్వకుండా మా వార్డు కౌన్సిలర్లను ఎలా చేర్చుకుంటారని నేరుగా ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఫోన్ చేసి ప్రశ్నించినట్లు తెలుస్తోంది. పార్టీలో చేరిన వారు వచ్చేసారి తమకే టికెట్ దక్కుతుందని ఆ కమిట్మెంట్ తోనే పార్టీలో చేరామని ప్రచారం చేసుకుంటుండగా అసలు కాంగ్రెస్ నాయకులు వచ్చే ఎన్నికల్లో తమ భవితవ్యం ఏంటని ఆందోళన చెందుతున్నారు.

### చిన్నారెడ్డి చేర్చుకుంటే వ్యభిచారమా..?

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు రాష్ట్ర రాజకీయాల్లో సీనియర్ నేతగా ఉన్న చిన్నారెడ్డి సమక్షంలో పలువురు టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరితే ఎమ్మెల్యే మెగా రెడ్డి వర్గం నాయకులు బిఆర్ఎస్ నాయకులను చిన్నారెడ్డి ఎలా చేర్చుకుంటారని చిన్నారెడ్డి ఇతర పార్టీల నేతలను చేర్చుకోవడం సరికాదని దిక్కులు పెక్కటిల్లేలా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఇష్టానుసారంగా విమర్శలు చేస్తూ చిన్నారెడ్డి పై మండిపడ్డారు. చిన్నారెడ్డి పార్టీలో చేర్చుకుంటే తప్పు అయినప్పుడు ఎమ్మెల్యే మేఘారెడ్డి చేర్చుకోవడం కూడా తప్పే కదా అని చిన్నారెడ్డి చేర్చుకుంటే వ్యభిచారం మేఘారెడ్డి చేర్చుకుంటే సంస్కారమా అని కాంగ్రెస్ నాయకులు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా రంజాన్ పండుగ రోజున పెద్దమందడి మండలం దొడగుంటపల్లిలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ లో బహుమతులు ప్రధానం చేసేందుకు ఎమ్మెల్యే మెగా రెడ్డి తో పాటు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిలు హాజరై బహుమతులు విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ దొడగుంటపల్లిలో కొందరు ఊసరవెల్లులు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు తహతహలాడుతున్నారని అలాంటి వారికి కాంగ్రెస్ లో స్థానం లేదని నవంబర్ 30 లోపు పని చేసిన వారికే అధిక ప్రాధాన్యం ఉంటుందని ప్రకటించడంతో బిఆర్ఎస్ కౌన్సిలర్ల చేరికపై రాజకీయ వర్గాల నుండి ఎమ్మెల్యేకు ప్రశ్నలు ఎదురవుతున్నా సమాధానం కరువైంది.

### అందరూ వద్దన్నా అందలమే..!

ఇటీవల మునిసిపాలిటీలో జరిగిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు ప్రజా ఆమోదం కలిగిన అసలు కాంగ్రెస్ నాయకులకు అవకాశం ఇవ్వాలని ఎందరు ఎన్ని రకాలుగా విన్నవించినా, సూచించినా, బ్రతిమిలాడినా బిఆర్ఎస్ పార్టీ నుండి వచ్చిన వారికే ఎమ్మెల్యే మేఘారెడ్డి అందలం వేయడంతో ఆయన నిర్ణయాలపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే క్రమంలో మేఘారెడ్డికి టికెట్ వచ్చేందుకు వనపర్తి నుంచి ఢిల్లీ స్థాయి వరకు పేరున్న చిన్నారెడ్డికి వ్యతిరేకంగా మేఘారెడ్డికి అనుకూలంగా వ్యవహరించిన నాయకులకు వెంట్రుక మందం అవకాశం ఇవ్వలేని దుస్థితి నెలకొనడంతో ఎమ్మెల్యే తీరుపై అసలు కాంగ్రెస్ నాయకుల్లో అసహనం మొదలైంది. ఎమ్మెల్యే మేఘారెడ్డిని ప్రభావితం చేసేందుకు వనపర్తి లో ఓ కోతుల గుంపు పనిగట్టుకొని ప్రణాళిక బద్ధంగా ఆయనను తమ గ్రిప్ లో వేసుకొని తప్పుడు నిర్ణయాలకు అవకాశం కల్పిస్తున్నారని అందరి నోటా వినిపిస్తోంది. ఇది ఇలాగే కొనసాగితే ఎమ్మెల్యే చరిష్మా రోజురోజుకు తగ్గిపోయే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అభిమానులు, శ్రేయోభిలాషులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోతుల గుంపు చెప్పే మాటలు వింటూ ఇతరులు ఏది చెప్పేందుకు వెళ్లిన సో, ఎస్, నాకు తెలుసంటూ ముక్తాయించడం ఎమ్మెల్యేకు పరిపాటైందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అచ్చంపేట నడిబొడ్డులో ప్లాట్ల వివాదం

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి,
(నేటి పోకస్న్యూస్)-చారగొండ వెంకటేష్ ఏప్రిల్ 12:

తెలంగాణ రాష్ట్రంలో భూములు, ప్లాట్లకు రెక్కలు వచ్చినట్లుగా ఉంది. కొన్నిచోట్ల నాడు ఉన్న రేట్లు నేడు ఆకాశాన్ని అంటుకునే విధంగా ఒక్కసారిగా భూములు, ప్లాట్ల రేట్లు అంచనాలకు అందని విధంగా ధరలు పలుకుతుండడం అందరికీ తెలిసిన విషయమే. అలాంటిది నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో తన సొంత పొలమైన యజమాని ఎలికంటి లింగయ్య 26, 27 గల సర్వేనెంబర్ లో 2029 సంవత్సరంలో 59 మందికి ప్లాట్ల రూపంలో ఒక్కొక్కరి దగ్గర 2 లక్షల నుండి 3 లక్షల వరకు డబ్బులు తీసుకొని ప్లాట్ల రూపంలో ఇవ్వడం జరిగింది. కొంతమంది రికార్డు తేగానే డొక్కాడని వారు తమ ప్లాట్లలో చిన్నపాటి ఇటిక మందం లో కుటీర గృహాన్ని ఏర్పరచుకొని, మరి కొంతమంది స్తోమతకు తగ్గట్టు బేస్మెంట్లు కట్టి, మరికొందరు పూరిపాక గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. 2019లో మాకు ప్లాట్లు విక్రయించిన భూ యజమాని లింగయ్య మళ్ళీ స్వార్థపూరితంగా దొంగ పత్రాలు రెవిన్యూ కార్యాలయంలో సృష్టించుకుని సర్వే నెంబరు 27/1 అంటూ వేరే వ్యక్తులకు ఇదే సర్వేనెంబర్ గల ప్లాట్లను అమ్మడం జరిగిందని బాధితులు ముఖ్యకంఠంతో వాపోయారు. ఇలా ఒకటి, రెండు కాదు ముగ్గురు పేర్లు మార్చడం పట్ల రోజురోజుకు 26, 27 గల సర్వే నెంబర్లు బాధితులకు, అక్రమంగా వేరే పేరు మీద చేసిన వారికి భూ వివాదం రోజురోజుకు తీవ్రస్థాయిలో చోటు చేసుకుంటుంది. శుక్రవారం పట్టణంలోని జెసిపి సహాయంతో 26, 27 సర్వేనెంబర్ లో ఉన్న పూరి పాకలు, బేస్మెంట్స్ పట్టపగలే నలుగురు చూస్తుండగా నిర్దాక్షణంగా తొలగిస్తూ ఉండడంతో విషయం తెలుసుకున్న బాధితులు సంఘటన స్థలానికి వచ్చి జెసిపిని పని ఆపేయాలంటూ అడ్డు తిరిగారు.



### అసలు బాధితులు రాకుండా మధ్య దళారులు జోక్యం కల్పించడం వెనక ఆంతర్యం ఏమిటి?

అచ్చంపేట పట్టణంలో ఆదర్శనగర్ 26, 27 గల సర్వే నెంబర్ లో అసలైన బాధితులు రాకుండా వేరే వ్యక్తులు తల దూర్చడం ఏమిటని 59 మంది బాధితులు ఆక్రోసానికి గురి అవుతున్నారు. అమ్మినోడు ఒకడు, కొన్నోళ్లు మరొకరు, వేరే పేర్ల మీద అయింది మరొకరికి, అయినప్పటికీ సంబంధిత బాధితులు మూకం మీదికి రాకుండా దళారులను పంపించడం ఏమిటని బాధితులు, పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు,

### అధికార బలంతో పేదోళ్ళ భూములు లాక్కుంటుండ్రు?

గతంలో టిడిపి, టిఆర్ఎస్ ప్రభుత్వాలను చూసాము కానీ నేడు అధికార బలంతో పట్టణంలో ఉన్న అధికార పార్టీ నాయకులు గార్లపాటి శ్రీనివాసులు 26, 27 గల సర్వే నెంబరు జోక్యం చేసుకొని మమ్ములను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు నేటి ఫోకస్ న్యూస్ తో శుక్రవారం తమ ఆవేదనలు తెలుపుకున్నారు. ఆయనతోపాటు అధికార పార్టీకి చెందిన బోయ కాజా, పిల్లి వెంకటస్వామి, రాజారాంలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇట్టి విషయంపై ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దృష్టికి తీసుకుపోగ తర్వాత మాట్లాడదాము అని చెప్పడం జరిగిందన్నారు.

### ఒకే సర్వేనెంబర్‌పై ముగ్గురు పేర్లు ఎలా సాధ్యం?

26, 27 గల సర్వే నెంబరు ఒకే భూమిని ముగ్గురి పేర్ల మీద రికార్డుల్లోకి ఎక్కడం ఏంటని పట్టణ ప్రజలు బాధితులు ఆశ్చర్యానికి లోనవుతున్నారు. ఇది రెవెన్యూ అధికారుల తప్పిదమా...? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కూలి నాలి చేసుకొని పైసా పైసా కూడా పెట్టి కష్టపడి సంపాదించి 2009లో ఆదర్శనగర్ కాలనీలో ప్లాట్ కొనుక్కుంటే రెవిన్యూ అధికారి తప్పిదం వల్ల కాగితాల మార్పిడితో మమ్ములను ఆగం పట్టించిండ్రు అని దళిత ఎస్సీ, ఎస్టీ బాధితులు తమ గోడును వెళ్లబుచ్చుకుంటున్నారు.

### ఇట్టి విషయంపై కలెక్టర్, స్థానిక సిఐఎస్ఐకు ఫిర్యాదు చేశాం: బాధితులు

గత ఆరు నెలల క్రితం జిల్లా ఎస్పీకి కలవడం జరిగిందని సర్వే నెంబర్ 26, 27 లో ప్లాట్లు కొన్న బాధితులు తెలిపారు. అదేవిధంగా గత సీఐ, ఎస్ఐలకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. శుక్రవారం మరోసారి భూవివాదం తీవ్రస్థాయిలో వేడెక్కడంతో అగ్రహించిన బాధితులు ముక్తకంఠంతో మాకు న్యాయం చేసే వరకు మా పోరాటం ఆగదని ఘాటుగా హెచ్చరించారు. సమస్య పరిష్కరించకుంటే పట్టణంలోని నడిబొడ్డున అంబేద్కర్ చౌరస్తా కూడలిలో మా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమి స్తామని ముక్తకంఠంతో మోతే హుస్సేన్, జబ్బు బక్కయ్య, ఇసాం మైనుద్దీన్, మోతే మల్లయ్య, మాత్రు నాయక్, కేతావత్ తారాబా యి, పుల్యా నాయక్, గోవిందు, మణెమ్మ, వెంకటేశ్వర్లు లతో పాటు మరి కొంతమంది బాధితులు తెలిపారు.



# పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చి చికిత్స పొందే పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఏఐపిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి వైద్యులకు సూచించారు. శుక్రవారం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వివిధ కారణాలతో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వైద్య చికిత్సలపై ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇతర వైద్యులతో మాట్లాడి రోగులకు సరైన వైద్యం అందించాలని కోరారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రాగి అక్షయ్ కుమార్, దివాకర్ యాదవ్, జిల్లెల ప్రవీణ్ రెడ్డి, రోహిత్, భాస్కర్, రామేశ్వర్ రెడ్డి, గడ్డం వినోద్ పాల్గొన్నారు.



# చుక్క రామయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్న్యూస్)-ఏప్రిల్ 12:

హైదరాబాదులో విద్యానగర్ లో నివసిస్తున్న ప్రముఖ విద్యావేత్త ఐఐటి చుక్క రామయ్య ను వారి స్వగృహంలో పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యు రాలు మామిడాల యశస్విని రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటా పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ ఉన్నారు.

# బిజెపి ఇంటింటి ప్రచారం





## భరత్ ప్రసాద్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

### బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా బిజెపి ఇంటింటి ప్రచారం చేపట్టింది. శుక్రవారం శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లి గ్రామంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డిల నేతృత్వంలో స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఈ మేరకు బిజెపి మండల అధ్యక్షులు వెంకటస్వామి ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి ప్రచారంలో ఓటర్లను కలిసి ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రధానిగా మూడోసారి నరేంద్ర మోడీకి అవకాశం కల్పించాలంటే మనమంతా మూకుమ్మడిగా బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ కు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మోడీ ఆశీస్సులతో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవచ్చని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఐటీ సెల్ కన్వీనర్ విరాట్ బూత్ అధ్యక్షులు చరణ్ హరీష్ వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాలు జ్ఞాన దీపికలు

### సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్




**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ :** పుస్తకాలు విజ్ఞాన దీపికలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. వనపర్తి పట్టణంలో విన్నర్స్ స్టడీ సెంటర్ వారు నిర్వహిస్తున్న గ్రంథాలయానికి సాహితీ కళా వేదిక ప్రతినిధులు శుక్రవారం పుస్తక వితరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శంకర్ గౌడ్ మాట్లాడుతూ పుస్తకాలు జ్ఞానానికి ప్రతీకలని పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న వారికోసం తమ సంస్థ పక్షాన అరుదైన దాదాపు వంద పుస్తకాలను అందజేయడం జరిగిందనీ ఆయన తెలిపారు.వనపర్తి విద్యాపర్తి గానే గాక విజేతలపర్తిగా నిలవాలని శంకర్ గౌడ్ ఆకాంక్షించారు.గ్రంథాలయ నిర్వాహకుడు విజయ్ ఆయన అభినందించారు. ఈనాటి కార్యక్రమంలో సాహితీ కళా వేదిక సభ్యులు బైరోజు చంద్ర శేఖర్,బండారు శ్రీనివాస్, బొజ్జిబాబు,రామ్మోహన్, ఈశ్వర్,వరుణ్, భరత్,తదితరులు పాల్గొన్నారు.

# కీ,,శే,, తిరునగరు గంగాధర్ జయంతి సందర్బంగా పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే



**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఏప్రిల్ 12 :** కీ. శే. తిరునగరు గంగాధర్ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణము సాగర్ రోడ్డు నందు గల వారి విగ్రహానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే శ్రీ. నల్లమోతు భాస్కర్ రావు వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మిర్యాలగూడ కు చేసిన కృషిని గుర్తు చేశారు. వారి వెంట మెరుగు రోశయ్య, ఉబ్బపల్లి మధుసూధన్ రావు, సలీం, బంటు శ్రీనివాస్, ఉదయ భాస్కర్, లింగా రెడ్డి, మామిడాల యల్లమ్మ, కునాల గోపాలకృష్ణ, ఖాదర్, గోవింద రెడ్డి బి.అర్.యస్ నాయకులు నివాళులు అర్పించారు.

# దాసి సుదర్శన్ సంస్కరణ సభ

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) ఏప్రిల్ : 12** మిర్యాలగూడ పట్టణంలోని వాసవి భవన్ నందు విలక్షణ చిత్రకారుడు, ఉత్తమ ఉపాధ్యాయుడు, రచయిత, జాతీయ అవార్డు గ్రహీత దాసి సుదర్శన్ సంస్కరణ సభలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి. వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాసి సుదర్శన్ వారి చిత్ర కళల ద్వారా వారి రచనల ద్వారా ఎంతో మందిని ప్రభావితం చేసి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు. వారి జీవితం ఎంతో మందికి ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# చెంచు పెంటల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ పి. ఉదయ్ కుమార్







**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ ఏప్రిల్ 12:** మరికొద్ది రోజుల్లో జరగబోయే నాగర్కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని లింగాల, అమ్రాబాద్ మండలాల్లోని ఫరహాబాద్, కుడిచింతలబైలు, సార్లపల్లి గ్రామాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఓటు వేయడానికి వచ్చే వారికోసం అన్ని వసతులు తాగునీరు, ఫర్నీచర్, మరుగుదొడ్లు సమకూర్చాలన్నారు. చెంచుపెంటల్లో మొదటిసారి గత అసెంబ్లీ ఎన్నికల్లో నిర్వహించిన పోలింగ్ కేంద్రాలను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని వసతులను కల్పించాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బి.జె.పి నల్గొండ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా గడ్డం వెంకట్ రెడ్డి





**మాడుగులపల్లి (నేటి ఫోకస్ న్యూస్) – ఏప్రిల్ 12 :** మాడుగులపల్లి మండలంలోని చెరువుపల్లి గ్రామ పంచాయతీ వాస్తవ్యులు గడ్డం వెంకట్ రెడ్డి బి.జె.పి నల్గొండ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా నియమితులైనారు బి.జె.పి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో మూడోసారి బి.జె.పి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలంగాణ రాష్ట్రంలో 17కు 17 పార్లమెంట్ స్థానాలు గెలుచుకుంటామని అన్నారు. నాపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర జిల్లా పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ బి.జె.పి పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, బి.జె.పి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, కార్యవర్గ సభ్యులు కన్మంత శ్రీదేవి రెడ్డి, రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వేణు, తదితరులు పాల్గొన్నారు.

# మృత్యు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు



మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్) – ఏప్రిల్ : 12 మిర్యాలగూడ పట్టణానికి చెందిన కాతోజు సోమాచారి, (విద్యుత్ శాఖ లైన్ మెన్) నిన్న రాత్రి హఠాత్ మరణం చెందారు. మరియు మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ నాయకుడు బైరెడ్డి పిచ్చిరెడ్డి (వయస్సు 70 సంవత్సరాలు) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ స్వర్గస్తులైనారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు శ్రీ నల్లమోతు భాస్కర్ రావు వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ఎం.పీ.టీ.సీ కళమ్మ వెంకన్న, పోట్ల వెంకటేశ్వర్లు, మల్గిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఒంటెద్దు రవీంద్ర రెడ్డి, పాక్స్ డైరెక్టర్ కొండేబోయిన శ్రీను, గజ్జల సత్యనారాయణ రెడ్డి, మాతంగి రవి, పిన్నమ్ యాదగిరి, నకరికంటి నాగేష్, చెన్నబోయిన శ్రీరాములు సుంకరి రమణ హనుమంతరావు, నరసింహారావు, గోపి, హరి కుమార్, వెంకటేశ్వర్లు, కొనకంచి సత్యనారాయణ, కృష్ణా రెడ్డి, వినోద్, సతీష్, మండలోజు సైదా చారి, మరియు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు..

# పూసపల్లి కుట్ర కేసు ఎత్తివేయాలి



సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఎండి నేత యం.గిరి డిమాండ్....

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఏప్రిల్ 12: సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పూసపల్లి కుట్ర కేసు ఎత్తివేయాలని లక్ష్మీపురం గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు యం గిరి మాట్లాడుతూ తెలంగాణలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకత్వం 24 మంది పై కుట్ర దేశద్రోహం కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజా పాలన అందిస్తామని స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని ఎన్నికల ముందు చేసిన వాగ్దానం మరిచి తమ వర్గ స్వభావం మారదని నిరూపించుకుంది ప్రజలకు ఇచ్చిన హామీలు పై దృష్టి పెట్టకుండా ప్రజా ఉద్యమాలపై నిర్బంధ ఖండను ప్రయోగిస్తుందని గత పాలకుల పాతదారిలోనే నడుస్తుందని ఆయన విమర్శించారు తెలంగాణ రాష్ట్రంలో నమోదైన ఉ పా కేసులు అన్నిటిని రద్దు చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెచ్చిన పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ 1992 ని రాష్ట్రంలో ఎత్తివేయాలని ప్రజల ఆకాంక్షలు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగించాలని ఏజెన్సీ గ్రామాల్లో గాలింపు నిత్యం జరుగుతున్న కూబింగు చర్యలు నిలిపేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీని ప్రజల్లో బదనాం చేసే విధంగా కొందరు అధికారులు పనిగట్టుకొని నిషేధ పార్టీగా ప్రచారం చేయటాన్ని ఖండిస్తున్నాం గత 55 సంవత్సరాలుగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ పై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు గత నెల రోజుల నుంచి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలో తీవ్ర నిర్బంధం కొనసాగుతుందని బూటకపు ఎన్కౌంటర్లు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి వాటిపై న్యాయ విచారణజరిపించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలు మానుకోవాలని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజల్లో విభజన కు దారిదిస్తుందని దానివల్ల దేశ ప్రజలు తీవ్రంగా నష్టపోతారని విభజన రాజకీయాలను మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పెద్దప్రోలు వెంకటేశ్వర్లు పి వై ఎల్ జిల్లా నాయకులు పులుసు రవి గోవిందరావు మరియు గోపి సన్నీ బన్నీ నాగేంద్రమ్మ కృష్ణవేణి జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బోడేపూడి సత్యనారాయణ జ్ఞాపకార్థం సందర్భంగా

# ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఏప్రిల్ 12: మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో మున్నలూరు వాస్తవ్యులు కీర్తిశేషులు బోడేపూడి సత్యనారాయణ జ్ఞాపకార్థం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు శుక్రవారం వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన సత్యనారాయణ కుటుంబ సభ్యులకి ధన్యవాదాలు సత్యనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. మధిర రెస్క్యూ టీం. ఆదరణ సేవ ఫౌండేషన్ 9963115303 నిస్సి




# మాల మాదిగలు ఒక్కటై. ఆర్ఎస్పిని గెలిపించాలి!

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గోరటి సూరి!!



నాగర్ కర్నూల్ ప్రతినిధి జయశంకర్ ( నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 12): మాల మాదిగలు ఒక్కటై బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రైవేటు మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గోరటి సూరి .మాట్లాడుతూ అగ్రవర్ణాలు అనుకుంటే రెడ్డి దొర తేడా లేకుండా ఏ పార్టీలో ఉన్న వాళ్ళు అనుకున్న వ్యక్తిని గెలిపించుకుంటారని అలాగే మాల మాదిగలం.కూడా ఒక్కటై. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి గతంలో గెలిచి ఏ ఒక్క అభివృద్ధి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు మాల అయినప్పటికీ మాలలు మల్లు రవికి ఓట్లు వేయొద్దని బిజెపి అభ్యర్థి భరత ప్రసాద్ కు మాదిగ లు ఓటు వేయవద్దని విజ్ఞప్తి చేశారు బిజెపి పార్టీ భారత రాజ్యాంగాన్ని మార్చి దళితులను చంపేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు అందరివాడు విద్య వైద్యం చెక్కబెట్టేవాడు ప్రపంచ చిత్రములు నాగర్ కర్నూల్ పార్లమెంటును మొదటి స్థానంలో నిలిపే. ప్రవీణ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డా.కోట రాంబాబు



(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఏప్రిల్ 12: మధిర మండలం సిరిపురం గ్రామంలో కంభంపాటి సునందరావు కుమారుడు అగ్రికల్చర్ ఏయి గురుమూర్తి,నిఖిత ల వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, నంద్రు విజయరావు, కనకపూడి శ్రీను, కనకపూడి సులోమాన్, వెల్లంకి సుధాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఇవ్వలేదని తండ్రిని హత్య చేసిన కొడుకు అరెస్టు

# మొబైల్ ఇవ్వలేదని తండ్రిని హత్య చేసిన కొడుకు అరెస్టు

## మానవీయ విలువలు కోల్పోతున్న సమాజంలో జరుగుతున్న హత్యలు బుద్ధి చెప్పని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కారణంగా చెడు వ్యసనాలకు బానిసగా యువత

రామకృష్ణాపూర్, (నేటి ఫోకస్ న్యూస్) :

మంచిర్యాల జిల్లా క్యతనపల్లి మునిసిపల్ పట్టణ ఆర్. కె.పి. పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు నగర్లో గురువారం రాత్రి తండ్రిని కొడుకు హత్య చేసిన ఘటన చోటుచేసుకుంది. మొబైల్ ఫోన్ విషయంలో తండ్రి రాయమల్లుకు కొడుకు రాకేష్ మధ్య గొడవ జరిగింది.ఇదే క్రమంలో రాకేష్ తండ్రి రాయమల్లు తలపై రోకలి దుడ్డుతో బలంగా కొట్టడంతో తల పగిలింది. తీవ్ర రక్తస్రావంతో ఉన్న రాయమల్లును భార్య రాజేశ్వరి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించింది. చికిత్స పొందుతూ రాత్రి రాయమల్లు (56) మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేశారు. పరారీలో ఉన్న రాకేష్ ను స్థానిక అంగడి బజార్ వద్ద శుక్రవారం పోలీసులు అరెస్టు చేసినట్లు మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి,పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. హత్యకు ఉపయోగించిన రోకలి దుడ్డును, రక్తపు దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 24 గంటల్లోనే పోలీసులు కేసును ఛేదించారు.